# YOU HAVE ONE MASTER, THE CHRIST

# మీకొక యజమాని ఉన్నాడు, ఆయన క్రీస్తు

ఈ కరపత్రము ద్వారా మనము ఎవరిమో, ఎందుకు ప్రత్యేకించి లూథరన్ సంఘమై యున్నామో మేము చెప్పుటకు ప్రయత్నించుచున్నాము.

**మనము క్రైస్తవులము.**

క్రైస్తవుడనగా అసలు ఎవరు? పూర్వము క్రైస్తములుగా పిలువ బడినవారు, యేసుక్రీస్తును అనుసరించువారు. వారు శిష్యులుగా పిలువబడిరి. ''నన్ను అనుసరించుడి'' అని యేసు వారితో చెప్పెను. ఈ అనుసరించువారితో '' మీకొక యజమానుడున్నాడని'' ఆయన చెప్పెను. ఆయనే యేసు. ఆయనను ఎక్కువమంది అను సరించుటకు యిష్టపడనందున, ఆయనను అనుసరించిన వారితో కొందరిని ''మీరు గూడ వెళ్ళి పోవుదురా''? అని ఆయన అడిగెను. వారిలో ఒకడు ''ప్రభువా మేము ఎక్కడికి వెళ్ళగలము? నీవు నిత్య జీవపు మాటలు గలవాడవు'', అనెను. మొదటిగా ఒక క్రైస్తవుడు అనుసరించువాడు లేక నజరేయుడైన యేసుకు శిష్యుడైనవాడు. ఆధ్యాత్మిక సంబంధ విషయములో ఆయన ననుసరించు వారు యితర స్వరమును వినరాదు.

క్రొత్త నిబంధన క్రైస్తవులను '' విశ్వాసులుగా'' పిలుచు చున్నది. యేసు తరచుగా ఈ మాటవాడెను. '' విశ్వశించి, బాప్తీస్మం పొందిన వాడు రక్షించబడునని'' ఆయన చెప్పెను. మరియు ఆయన యందు విశ్వాసముంచు వాడెన్నడును నశించడు దానిని గూర్చి ఆశక్తి గలవాడై యుండును, విశ్వాసి విశ్వసించు దానిని గూర్చి యేసు నిశ్చయత లేకుండా చెప్పలేదు. ఆయన సేవా పరిచర్యలో ఒక విషయమునందు ప్రజలు ఒక విషయములో అనేక ఉద్దేశములు కలిగి యున్నారు. (ప్రస్తుతమువలె) ఆయన ననుసరిచు పండ్రెండు మందిని ఈ ఉద్దేశాలను గూర్చి అడిగి యున్నాడు. ఆయనను గూర్చి వారేమి నమ్ముచున్నారు అని అడిగెను. వారు '' నీవు క్రీస్తువు సజీవుడైన దేవుని కుమారుడవని'' చెప్పిరి క్రైస్తవుడు యేసు దేవుడని నమ్మును. ఆయన పరిచర్య విషయమై ఆయన అనుచరులు ఏమినమ్ముచున్నారో యేసుకు ఖచ్చితముగా తెలియును ఆయన ''తప్పిపోయిన వారిని వెదకి రక్షించుటకు'' వచ్చి యున్నాడు. ఆయననికో దేముతో చెప్పినట్లుగా ఆయన జీవితమంతా విలువ త్యాగముపై ఆధారపడివుంది. గనుకనే ''మనుష్య కుమారుడు ఎత్తబడవలెను. (శిలువవేయిబడాలి) ఆయన యందు విశ్వాసముంచువారు నిత్య జీవము గలవారు. యేసు పుట్టక ముందు చట్ట బద్ధమైన తండ్రితో ఆయనకు ''యేసు'' అను పేరు పెట్ట వలెనని దూత చెప్పెను, ఎందుచేత ఆయన తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించునని ఒక క్రైస్తవుని నమకము. మొదటి అనుచరులు యేసు పునరుత్థానుడైన దేవుడని, పరలోకమందును, భూమి మీదను సర్వాధికారము గలవాడని నమ్మిరి. మరియు ఆయన ఎల్లప్పుడూ, వారెక్కడ వున్ననూ వారితో ఉండునని తలంచిరి. ఆయన మరల వచ్చుననియు, ప్రపంచమునకు ముగింపు తెచ్చుననియు చెప్పి ఆయనను నమ్మిరి. ఆ సమయమున ఆయన మనుష్యులందరికి విశ్వాసులకు, అవిశ్వాసులకు న్యాయముతీర్చునని యునమ్మిరి. మనుష్యుడు దేవుని యొద్దకు, పరలోకమునకు ఆయన ద్వారా మాత్రమే వచ్చునని నొక్కి చెప్పెను. ఆయన తానే మార్గము, సత్యము జీవమునని చెప్పెను.

ఈ విధమైన నమ్మికతో అనుసరించుటయే ఒక వ్యక్తిని క్రైస్తవునిగా చేయును. పాపులు వారంరతట వారే అనుసరించు వారు గాగాని, విశ్వాసిగా గాని కాలేరని యేసు చూపించెను. ఆయన ననుసరించువారికి అనుసరించుటకును, నమ్ముటకును శక్తినిచ్చెను, శిష్యుల బోధ ద్వారా పరిశుద్ధాత్మను పంపుదునని ఆయన వాగ్దానము చేసి, యేసు దేవుడని నమ్మి, ఆయనను తమ స్వరక్షకునిగా అంగీకరించుదురనెను. ఈ ప్రపంచంలో ఏ క్రైస్తవుడు స్వతహాగా మంచివాడు కాదు. దేవుని యొక్క మంచితనము అతనిని విశ్వాసిగాను, శిష్యుని గాను మార్చును.విశ్వాసము దేవుని మాట వినుట ద్వారా కలుగును. దేవుని వాక్యము యొక్క శక్తి ద్వారా పరిశుద్ధాత్మ విశ్వాసిగా లేక క్రైస్తవునిగా మార్చును. యేసు యొక్క సువార్త మార్చును. పరిశుద్ధాత్మ ఒక అవిశ్వాసిని విశ్వాసిగా మార్చుటకు బాప్తీస్మము మరియొక మార్గమై యున్నది. బాప్తీస్మము నందు గూడ దేవుని మాట యొక్క శక్తి యున్నది.

మనము గుర్తించిన పరిశుద్ధాత్మ విశ్వాసులు బోధించుటకును, బాప్తీస్మం ద్వారా యితరులను విశ్వాసులుగా, యేసును అనుసరించువారినిగా మార్చుటకు సహాయ పడుచున్నది. భూమిని విడువక ముందు యేసు ఆయననుసరించు వారి మీద పరిశుద్ధాత్మను ఊది వారికి ఆయన అధికారమిచ్చెను. ఆ అధికారమేదనగా ప్రపంచంలోని అందరిపాపములు క్షమించు అధికారము. విశ్వాసులందరూ కలిపి సంఘము గా పిలువబడిరి. సంఘము నిజముగా యేసు యొక్క కుటుంబము. నిజముగా ఆయన వారిని సహోదరులు, సహోదరీలని పిలిచెను. యేసు ఒక మనుష్యుని తన్ను అనుసరించువానిగా తెచ్చినపుడు అతనిని గూడ తండ్రియైన దేవుని కుటుంబములో ఒక వ్యక్తిగా మిగిలిన విశ్వాసులతో, పాటు క్రైస్తవులతో సంఘసభ్యునిగా చేయుచున్నారు.

మరియు సామాన్య క్రైస్తవులు లేక యేసు శిష్యులనగా ఆయన వాక్యమందు విశ్వసించు ప్రజలేనని చెప్పబడి యున్నది. సువార్త వినుట వలన మనము సంఘమునకు చెందినవారమై యున్నాము. మనలో ప్రతి ఒక్కరు యేసును అర్థం చేసికొనుటలో

ఎదుగుచు, యేసు దేవుని కుమారుడై యుండి పాపములను క్షమించునను నమ్మికలో ఎదుగుచున్నాము మరియు దానికి ప్రతిగా ఆయనను సేవించుటలోను, ప్రేమించుటలోను ఎదుగుచున్నాము. ప్రతి మనుష్యుడు పాపియై యుండి, దురదృష్టవ శాత్తు బయట క్రైస్తవేతరుని కంటె అధికునిగా కనబడుట లేదు. కానీ విశ్వాసి యేసునందు క్షమాపణ, మరియు నూతన శక్తిని పొంది వారి యజమానుడు,బోధకునివలె జీవించుటలో గొప్ప వ్యత్యాసమున్నది. పాప లోకము నుండి మరణము నందుకొని పోబడి, పరిపూర్ణ సంతోషముతో లోకమునందు ప్రభువుతో నుండుటకు అతడు సిద్ధపడి, ఆదినము కొరకు కనిపెట్టి యుండును. ఈ కనిపెట్టు సమయములో క్రైస్తవులు అనేక మంది ప్రజలను దేవుని యొద్దకు నడిపించుటకు మిక్కిలి ఆశ గలిగి త్వరపడుచుందురు.

## Why paerticular church? ప్రత్యేక సంఘముగా ఎందుకుండవలెను?

యేసును అనుసరించువారు లేక విశ్వాసులందరు ఒకే కుటుంబమునకు చెందిన వారు గనుక ఒకే సంఘమై యుండవలెను. క్రైస్తవులందరు కలిసి పనిచేయుచు ఒకరినొకరు బలపరచుకొనవలెను మరియు సువార్తను అందరూ కలిసి పంచిపెట్టవలెను. 2000సం॥లలో ఆది అపోస్తలులు వారి కాలములో సువార్తను వ్యాపింపజేసినందున ఏమి జరిగినదో కొద్దినిమిషములు చూద్దాము.

సంఘము దాని విశ్వాసమును అనేక మంది ప్రజలకు అనేక ప్రాంతములలోకి తీసికొని వెళ్ళినందున, అది గ్రీకు, రోమా ప్రపంచమును ప్రభావితము చేయుటే గాక, దురదృష్టవ శాత్తు గ్రీకు, రోమను వేదాంతములు, మతములచే ప్రభావితమైనవి. ఇది ఒక క్రమపద్ధతి. పరి.పౌలు ఇది జరుగబోవు చున్నదని హెచ్చరించెను. యేసు ఒక విషయం వక్కాణించెను, అదేమనగా సంఘము నందు మానవ అధికారము ఉండరాదు.ఆయన ఒక్కడే బోధకుడు, మరియు యజమాని, మనుష్యులు ఏమి విశ్వసించవలెనో, సంఘము ఏమి బోధించవలెనో నిర్ణయించువాడు ఆయన ఒక్కడే.కానీ క్రమముగా లోకాధిపత్యము పెరిగెను. నాయకులు వారికి వారే ఎక్కువ అధికారము తీసికొనిరి. క్రమముగా పాప పరిహార పత్రములు అధికమయ్యెను. ప్రధాన యాజకుడు లేక లోక సంబంధమైన సంఘనాయకుడు తాను క్రీస్తుకు బదులుగా వచ్చెనని చెప్పెను. అందువలన తాను క్రొత్త పద్ధతులు, బోధలు యేసును అనుసరించు వారు అంగీకరించవలెననెను. ఉదా: ఆ ప్రజలు సహాయం కొరకు ను ప్రార్థన చేయవలెననెను.పరలోకమునకు, నరకమునకు మధ్య ఆత్మలు తాత్కాలిక శ్రమ పొందు స్థలము అని పిలువబడు స్థలమున్నదని అతడు బోధించెను.అదే విశ్వాసులు మరణించిన తర్వాత పోవు స్థలము. ఇచ్చట వారి పాపముల విషయమై సంఘము తృప్తి పడువరకు బాధ ననుభవింతురు. యేసు వారి పాపముల కొరకు మరణించినను సంఘము విశ్వాసులకు శిక్షవిధించుచుండెను. అదేమనగా ప్రత్యేకమైన పనులు, ప్రత్యేక ప్రార్థనలు, యాత్రలు మొదలగునవి. ఇప్పుడొక మనుష్యుడు తన జీవిత కాలము లో మంచి క్రియల వలన చాలినంత తృప్తిగా మంచికార్యములు చేయనిచో, అతని మరణానంతరము అది ముగించబడును. కాని అతని ఆత్మ తాత్కాలికంగా శ్రమనొందు స్థలము నందు తిరుగాడేచుండును. అతని ఆరాధన మీద అతని విడుదల ఆధారపడియుండును. ఇదెట్లు పనిచేయును? యోసేపు, మరియ, పేతురు మొదలైన ప్రత్యేకమైన పరిశుద్ధులు తాముచేయవలసిన వానికంటె ఎక్కువ మంచి పనులుచేసి, మిగుల యోగ్యమైన పరిశుద్ధులు తాము చేయవలసిన వాని కంటె ఎక్కువ మంచి పనులుచేసి, మిగుల యోగ్యమైన జీవితము జీవించిరి. ఈ అధికమైన పనులు వారి పాపములకు తగిన తృప్తి పొందని విశ్వాసులకు అధిక ఫలితమునిచ్చును. యాజకుడు చేసిన ఆరాధనలు గతించిన స్నేహితుని లేక బంధువు పక్షంగా ఫలితమిచ్చెను. ఆత్మశిక్షననుభవించు కాలము తగ్గించుకొనుటకు, పాప పరిహారమునకు సంఘములో ప్రత్యేక పని కొరకు కొంత డబ్బు కట్టవలెను. పోపుఇట్టి బహుమతుల వలన శిక్షాకాలము తగ్గించు అధికారం కలిగి యుండును. పోపులు సంఘ సలహాదారులు ప్రవేశపెట్టిన తప్పుడు సిద్ధాంతములలో ఇది ఒకటి.

యజమానుడైన యేసుపట్ల నమ్మకముగా నుండుట ఎట్లనగా ఆయన బోధలకు వ్యతిరేక మైనయిట్టి బోధలను అనుసరించకుండా విశ్వాసులుండుట యేసుకు కావలసి యున్నది. ప్రజలు అనేక సంవత్సరములు అజ్ఞానముగా నున్నను, మధ్యకాలములో వారు బైబిలు చదివి, నేర్చుకొనుట ప్రారంభించిన తర్వాత పాప పరిహార పత్రికలు, ఇతర పద్ధతులు, క్రీస్తు బోధకు వ్యతిరేకముగా పోపులు బోధించిన వాటిని ప్రజలు ప్రశ్నించిరి. యేసు ఆయన శిష్యులు బోధించిన వాటిని బోధించుటకు మార్టిన్ లూథర్ అను బైబిలు విద్యార్థి యొక్క మనసాక్షిబల వంత పెట్టెను. రోమన్ సంఘము లూథరు చెప్పిన సత్యము నంగీకరించక, తాను చెప్పిన బైబిలు సిద్ధాంతములను ఖండించిరి. సజీవుడైన ప్రభువుకు క్రీస్తుకు నమ్మకముగానుండుట ఎట్లనగా ఆయన ననుసరించువారు రక్షకుని బోధలకు వ్యతిరేకమైన బోధలకు ప్రత్యేకముగానుండవలెను. దేవుని వాక్యము, అందలిజీవము లోకములో విలువైన వాటి యందు నమ్మిక కలిగించును మరియు పరిశుద్ధ రక్షణ జలముతో మానవుల బోధలను కలుపలేము. అందువలననే మనము ఈ దినము రోమన్ కేథలిక్ సంఘము నుండి వేరై యున్నాము. సంస్కరణ సమయములో సత్యమైన బోధను, సువార్త ప్రచారమును ఖండించినట్లు, తప్పుడు బోధలు ప్రవేశపెట్టినట్లు మనకు స్పష్ట మగుచున్నది.

## Why so Many Protestant Churches? (అనేక ప్రొటెస్టంట్ సంఘము లెందుకు?)

ఇదొక విచారకరమైన కథ మరియు బోధ. సాతాను ఆదాము, హవ్వలను శోధించినప్పటి నుండి, దేవుడు యేసు ద్వారా చూపిన సత్యమార్గము నుండి మనుష్యులను తప్పించుట మానలేదు. సంస్కరణోద్యమ సమయమున చాల మంది బోధకులు,లూథరు

బైబిలు చదివి రోమన్ సంఘముతో చర్చించిరి. ఇప్పుడు మరియొక కారణము అనేక తిరుగుబాటు సంఘములను విడగొట్టెను. అన్ని రంగములలో ఇదొక నూతన అధ్యయన కాలము ఈ కాలమునకు విజ్ఞాన కాలమని పేరు, లేక కళలు, విద్యారంగములలో ఒక నూతన ఉజ్జీవశకము అందురు. మానవుడు కారణము తెలిసికొను స్థాయి వృద్ధి చెందెను. ఇది విజ్ఞానశాస్త్రము, కళలందు మంచిదే గాని మతవిషయంలో చాల ప్రమాదము.

ఇచట తెలిసికొనుటనేది మనిషికి సేవకునిగా నుండి భాష ద్వారా చదివి దేవుని వాక్యమందలి సత్యమును వెలికి తీయుటకు సహాయపడును లేదా తెలిసికొనుట మానవునికి యజమానిగా నుండి సత్యమునుండి దూరపరచును. ఏలయనగా మానవుడు పాపము వలన చెడిపోయి, దేవుని మార్గం వ్యతిరేకించును. తెలిసికొనుట (జ్ఞానము) ఎల్లప్పుడూ దేవుని వాక్యంచే బంధించబడి యుండాలి. అనేకమంది దిద్దుబాటు దారులు దేవుని ధర్మశాస్త్రమును అనువదించుట ద్వారాను, ఉన్నత స్థితిని మానవుని తీర్పు తెలుపుట ద్వారా రోమును వ్యతిరేకించిరి. దేవుని వాక్యము జ్ఞానమునకు, మనస్సాక్షికి వ్యతిరేకముగా నున్నచో, ఈ బోధకులు బైబిలు సారాంశమునకు తగియుండునట్లు చేసి, మానవుని జ్ఞానమునకు మిక్కిలి అంగీకారమగునట్లు చేసిరి. ఇది ఒకవేళ అనేక భేదములు గల గుంపులుగా దారి తీసియుండవచ్చు. అనేక విధములుగా తర్జుమా చేయబడిన బైబిలు ప్రతి మనిషి యొక్క జ్ఞానమును తెలుపుచున్నది. అన్ని సంఘములు దేవుని వాక్యమునకు లోబడినప్పుడే ఐక్యముగా వుండవలెను.

ఇందువలన ప్రభురాత్రి సంస్కారములో యేసు శరీరము, రక్తము ఉన్నవను సంగతి గ్రహించలేకపోవుచున్నారు. గనుక రొట్టె, ద్రాక్షా రసము యేసు శరీరమునకు, రక్తమునకు బదులుగా నున్నవని బోధించు గుంపులుగా ఏర్పడిరి. మరికొందరు చిన్న పిల్లలు విశ్వసించలేరని చిన్న పిల్లల బాప్తీస్మము లేకుండా సంఘములు స్థాపించిరి. ఇట్టి మిశ్రమ కారణములవలన సువార్త అనేక సంవత్సరములు వ్యాప్తి చెంది గుంపులు రెట్టింపయ్యెను. ఇప్పుడు మనకు 250 గుంపులు లేక శాఖలు గలవు. మానవ జ్ఞానం రాబోవు జీవితం మీద కన్న ఈ జీవితముపైన ఎక్కువ ఆధారపడియుండును. కొందరు పొగ త్రాగకుండుట, మత్తుమందు సేవింపకుండుట మొదలగునవి. క్రైస్తవ్యమునకు గుర్తుగా బాహ్యజీవితమున పాటింతురు. కొందరు ప్రజలయొక్క లోక సంబంధమైన క్షేమమును కోరి సాంఘీక సేవ మరియు న్యాయము ద్వారా బీదరికము వలనైన భేదమును పోగొట్టి, నివసించుటకు ఈ లోకమును ఒక మంచి ప్రదేశముగా చేయ ప్రయత్నింతురు. గత 100 సంవత్సరములలో సువార్తతో కలిసియున్న మిశ్రమ తర్కము దాదాపు లెక్క లేనంత మంది తిరుగుబాటు సంఘ బోధకులు, ఆ సమయంలో మనుష్యులచే వ్రాయబడిన గ్రంథములే దేవుని వాక్యంగా ఎంచునట్టు నడిపించెను. వారు దాదాపు సృష్టి ఆరంభమునుండి యేసు చనిపోయి పునరుత్థానుడైనంత వరకు దేవుని బోధను తృణీకరించిరి. యేసును అనుసరించువారమైన మనము "సువార్త - తర్కము" అను సూత్రమును (సిద్ధాంతము) వ్యతిరేకించి "సువార్త - పోపు" అను సిద్ధాంతము ధర్మశాస్త్రమందలి ప్రతి చిన్న అంశమై యున్నదనుటకు బలవంతము చేయబడుచున్నాము. సంఘములో స్థిరపరచబడిన కొన్నింటిని, యేసు బోధలను వ్యతిరేకించు నమ్మకము, యథార్థత వల్ల అసాధ్యముగనున్నది. సత్య వాక్యము రక్షణనిచ్చుననుటకు గట్టి ఆధారము గలదు. పరలోకమునకు మార్గమైన మన బోధకుని కంటే పోప్‌కు గాని, లోక తర్కమునకు గాని లోబడలేము. అందుచే మనము లూథరన్స్‌గా పిలువబడుచున్నాము గానీ లూథరు యొక్క యితర తర్జుమాలను అనుసరించుట వలన కాదు గానీ అతడు దేవుని వాక్యమునకు విధేయులము కావలెనని నొక్కి చెప్పెను ఆ వాక్యము మనుష్యుని తర్కమును ఒప్పుకొనునో లేదో తెలుసుకొనవలెను.

## Why so many Lutheran Churches (అనేక లూథరన్ సంఘములెందుకున్నవి?)

కేథలిక్కులు, తిరుగుబాటు చేసిన వారు వేరైరి. లూథరనులు ఇతర తిరుగుబాటు దాడులనుండి వేరైరి. లూథరనులను పేరుకొన్ని గుంపులను సాతాను దాడినుండి తప్పించలేదని లూథరనులు వారంతట వారే విడిపోయినారు. సంఘములో అబద్ధ బోధలే మళ్ళీ మళ్ళీ వ్యాపించి అవి వాటిని పతనము చేసెను. లూథరు చనిపోగానే అనేకమంది లూథరన్ బోధకులు ఆయన లోకమునకు బోధించిన సువార్త సత్యములను మార్చివేసిరి.

గత 100 సం॥ నుండి ఒక క్రొత్త సిద్ధాంతము పనిచేయుచున్నది. వేరు వేరు తర్కములవలన అనేక గుంపులుగా విడిపోయిన సంఘములు మరలా మనుష్యులందరు ఏకమగునట్లు చేయుటకు ప్రయత్నించుచున్నవి. ఇది అన్ని సంఘములను దేవుని వాక్యమునకు లోబడమని చెప్పుట జరుగుచున్నది. ఈ ఉద్యమములో సంఘములను ఐక్యపరచుటకు నాయకత్వం వహించువారు బైబిలును దేవుని వాక్యంగా ఎంచుట లేదు. అన్ని సంఘములలో కొంత సత్యము, కొన్ని పొరపాట్లు ఉన్నందున అందరూ వారి బోధనలను గూర్చి చర్చించుకొని, వారి వ్యక్తిగత అభిప్రాయములతో రాజీపడి ఒకటిగా ఉండవలెనని తర్కము జరుగుచున్నది. ఏ ధర్మశాస్త్రమైనా అది మంచిదైనా, చెడ్డదైనా ఇది దేనికి బాధ్యత వహించుట లేదు. ఇది మత సంబంధమైన ఐక్యతగా పిలువబడుచున్నది. ఈ గుంపులన్నియు సంఘకార్యములలోను ఒకరినొకరు సమర్థించుకొనుచు, బోధలలో ఒప్పందం లేకుండా యున్నవి. 1830లో ఒక ప్రష్యా రాజు (పాలకుడు) తన ఆధీనములోని తిరుగుబాటు సంఘములన్నియు కలిసియుండవలెనని చట్టము చేసెను. కొందరు లూథరన్ క్రైస్తవులు అమెరికాకు వలస వెళ్ళి, పరిశుద్ధ లేఖనముల ప్రకారం సువార్తను బోధించు అధికారము కలిగియుండుటకు యిది దారి తీసెను.

ఈ ఐక్య ఉద్యమము వలన అనేక లూథరన్ సంఘములు ప్రభావితమయ్యేను. కొందరు అబద్ధ బోధ గల సంఘములలో సభ్యత్వము గలిగి, పనిచేయుటకు చురుకుగా పనిచేసిరి. దీని ఫలితముగా వారి స్వంత శాఖలోని పొరపాట్లు సహించువారైరి. అబద్ధ బోధ తీవ్రమైన (చాలా) తప్పుగా ఎంచబడలేదు. 100 సం॥ నుండి ఒక గుంపుకు చెందిన లూథరన్ సంఘములు గొప్ప పశ్చాత్తాపము గల లూథరత్వమును అనుసరించుచూ వారు ఏవిధమైన మత సత్యమునైన వ్యతిరేకింతురు. వారు వారి పాఠశాలలలో గాని, సంఘములో గానీ అబద్ధ బోధను సహించరు. వారు సంఘమునకు ఒక మాట నొక్కి చెప్పుదురు. అదే "యేసు మాట." పొరపాటు ఎక్కడైన ఎవరినైనా ప్రభావితం చేయును. అయినను అవి యేసుకు విరుద్ధమని ఎరిగి అట్టి వేరైన బోధలను ఆయన సంఘములో సహించుచున్నారు. భేదములు వచ్చినపుడు దేవుని వాక్యంలో వెదకి ఆ సమస్యను పరిష్కరించుకొనుటకు యేసునకు లోబడియుందుము. అంగీకరించుట, అంగీకరించకపోవుట అనునది మత కర్తయయిన యేసు మీద మాత్రమే ఆధారపడియున్నది.

మేము చెప్పినట్లు 100 సం॥ నుండి ఈ సంఘమును నూతన మార్గములను, ధర్మ శాస్త్ర విషయములలో నిర్లక్ష్యమును వ్యతిరేకించుచున్నది. 1935 సం॥ నుండి మిస్సోరిసినడునందలి ఈ శాఖకు చెందిన పెద్ద సంఘము స్వేచ్ఛ, సహనము కలిగి, చాలా నిర్లక్ష్యముగా నున్న యితర లూథరన్ సంఘముల వైపు ఐక్యముగా పనిచేయుటకు చురుకుగా కదలుచున్నది. ఈ సినడు తన ఆలోచనతో ప్రస్తుత తిరుగుబాటు సంఘము యొక్క ఆలోచనా విధానమును మార్గములోనికి తెచ్చు చున్నది. మిస్సోరి సినడు దేవుని వాక్యమునందలి సత్యమును దాచి పాత, క్రొత్త సవాళ్ళను ఎదుర్కొనుచు బాధ్యత వహించిన లూథరన్ గుంపుల మధ్య గొప్ప ప్రమాదమును సృష్టించెను. పొరపాట్లను సహించు ఈ ఉద్యమము, ప్రపంచ క్రైస్తవ ఉద్యమంగా పిలువబడుచు, ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరి ఆలోచననూ ప్రభావితము చేయుచున్నది. సంఘము యొక్క శరీరము యొక్క జ్ఞాన పరిమితిని బట్టి ఈ గుంపులు ఒకదానినుండి మరొకటి వేరగుటవలన, ధర్మ శాస్త్ర వ్యతిరేకతను ఈ రాజీ ధోరణి తగ్గించుచున్నది. బలహీనత - రాజీ అనునవి దాదాపు అన్ని గుంపులను ప్రభావితము చేయుచున్నవి. ఇది సంఘ శరీరములకు బాధాకరమైన సమయము.

## **Our Church** (మన సంఘము)

ఈ క్లిష్ట పరిస్థితులలో లూథరన్ ఒప్పుకోలు సంఘయు ఉద్భవించెను. మనము చూచినట్లుగా మన వెల లేని సువార్త విభేదములు రాజీ లేని ధోరణి వలన నిరపాయముగా నుండెను. ఈ సత్యములను మరల ఒక నూతన సంస్థలో ప్రవేశపెట్టుటకు మేము బలవంతము చేయబడితిమి. వేరైనవి కలుపకుండ క్షమించుట అను యేసు సువార్తను, మార్పు చేయక, సత్యవిషయమైన అనుమానములు లేకుండ స్పష్టంగా యేసు సువార్తను ప్రకటించి, యేసును ఘనపరచుటకు అంగీకరించితిమి. మనము పొరపాటు చేసే మానవులమని మనకు తెలియును. అయినను ఆ తప్పు పరిశుద్ధ స్థలంలో గాని సహించబడదను సిద్ధాంతమును ఒప్పుకొనుచూ అది జరిగినపుడు దానితో సంబంధం కలిగియున్నాము. దేవుని యొక్కబలము వలన యేసు క్రీస్తు యొక్క సత్యమును భద్రపరచుకొని, మోసుకొనిపోవుచున్నాము. యేసు సువార్త మన బోధలన్నింటిని తొలగించును గాని యేసు సువార్త కృప ద్వారా మనుష్యులందరిని కలుపును.

"ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్తమైన వారలారా! నాయొద్దకు రండి. నేను మీకు విశ్రాంతినిత్తును."

ఈ కరపత్రములోని దాదాపు 60 బైబిలు వాక్యాలలో లూథరన్ విధానమును స్పష్టముగా చూడవచ్చు. ప్రతిలూథరన్ యొక్క బోధ బైబిలు బోధగాను, ప్రతి బైబిలు బోధ లూథరన్ బోధగాను వుండవలెను.

మత్తయి 9:9:, 23:8, యోహాను 6:68, అ.కా 5:14, మార్కు 16:16, యోహాను 3:16, మత్తయి 16:16, లూ కా 19:10, యోహాను 3:14-15, మత్త 1:21, మత్త 24-25, యోహాను 14:6, 16-17,26, 1 కొరి 12:3, రోమా 10:17,614, హెబ్రీ 4:12, యోహాను 20:21-23, మత్త 12:49-50, ఎఫెసి 2:19-22, 2 పే 3:18, 1 పే 2:2, 2:21, యోహాను 13:15-17, 2 తిమో 4:8, ఫిలిప్పి 3:11-14, అ. కా 20:28-29, 2 తిమో 4:3-5,

క్రీస్తు విరోధి 2 థెస్స 2:3-11,

ఒకే మధ్యవర్తి 1 తి 2:5,

ఆత్మల శిక్షా స్థలం లేదు. హెబ్రీ 9:27, లూకా 16:19-31, రోమా 8:1 రోమా 3:10-18, ఎఫెసి 2:8-9, 1యో 1:7, అ. కా 8:31-32, 2 యో 9, రోమా 16:17-18,1 కొరి 1:17-31, 2:14-16, హెబ్రీ 11:1, 1 కొరి 11:24-25, మత్తయి 18:6, 1 పేతు 3:31, 2 తిమో 3:16, 2 పే 1:21, 1 కొరి 1:10, ఫిలిప్పి 1:27, 2:2, ఎఫెసి 4:3, రోమా 15:5-6, గల తి 5:9, కీర్త 119:105 సామె 6:23, ప్రకటన 22: 18-19, మత్తయి 11:28.